క్లుప్తంగా

పేదల అభివృద్ధికి కృషి



నర్సంపేట రూరల్ : పేదల అభివృద్ధికి కృషిచేస్తానని తెలంగాణ రాష్ట్ర రెడ్డి జేఏసీ అధ్యక్షుడు గోపు జయపాల్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర రెడ్డి జేఏసీ అధ్యక్షుడిగా ఎన్నికైన జయపాల్‌రెడ్డికి నర్సంపేట మండలంలోని రాజపల్లి గ్రామంలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెడ్డి కార్పొరేషన్ తోపాటు పేదల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని ప్రకటించారు. నాయకులు గుర్రాల రాఘవరెడ్డి , కంది గోపాల్‌రెడ్డి, నల్లా మనోహర్‌రెడ్డి, నామాల సత్యనారాయణ, నాగవెల్లి కేశవరెడ్డి, నూనె కుమారస్వామి, గోలి బక్కారెడ్డి, నరహరి తిరుపతిరెడ్డి, రవీందర్ రెడ్డి, బొద్దిరెడ్డి నర్సింహారెడ్డి, హన్మంతరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వరుడికి ప్రత్యేక పూజలు



సంగెం : మండలంలోని గవిచర్లలో గల కంఠ మహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆ సంఘం పెద్దమనిషి గుళ్లపల్లి శ్రీనివాస్ తెలిపారు. గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన కంఠమహేశ్వర స్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొనికెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నిక



చెన్నూరి కిరణ్‌రెడ్డి



ఒలిగె నర్సింగరావు

దుగ్గొండి : మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నాచినపల్లి గ్రామానికి చెందిన చెన్నూరి కిరణ్‌రెడ్డి, రేకంపల్లి గ్రామానికి చెందిన ఒలిగె నర్సింగరావు ఎన్నికయ్యారు. ఈమేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ఇరువురికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్‌రెడ్డి, నర్సింగరావు మాట్లాడారు. మండలంలోని అన్నీ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తామన్నారు. కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామన్నారు. తమ నియామకానికి సహకరించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, నియోజకవర్గ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఖానాపురం : ఖానాపురం రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని మాజీ అధ్యక్షుడు ఎడ్ల భిక్షంరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చూడి లింగారెడ్డి, అధ్యక్షుడిగా అన్నం అప్పిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా చూడి బాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సామ వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా కట్టా సుదర్శన్‌రెడ్డి, కోశాధికారిగా ఎడ్ల సత్తిరెడ్డి, సభ్యులుగా చొల్లేటి జనార్దన్‌రెడ్డి, ముసుగు మల్లారెడ్డి, తుక్కాని సుధీర్‌రెడ్డి, వేంపల్లి సందీప్‌రెడ్డి, ముఖ్య సలహాదారులుగా సంజీవరెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వీరారెడ్డి ఎన్నికయ్యారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన మోటపోతుల రజితకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.18,500ల చెక్కును ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా మండల సమన్వయ కమిటీ సభ్యులు, సర్పంచ్ మునుకుంట్ల యశోదబాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో బూర యాకయ్యగౌడ్, బాషిమియా, మైబెల్లి, అశోక్, రవి, చీమల భిక్షపతియాదవ్, బొట్ల మధు, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

శాయంపేట : వేసవి నేపథ్యంలో బాటసారులు, ప్రజల దాహార్తిని తీర్చేలా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వరల్డ్ పద్మశాలీ క్లబ్ అధ్యక్షుడు రామ శ్రీనివాస్, ఎస్సై వీరభద్రరావు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాశ్ అతడి తల్లిదండ్రులు కైలాసం-కనక మహాలక్ష్మీ, భార్య రమాదేవి స్మారకంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై వీరభద్రరావుతో కలిసి రామ శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. ఎండ తీవ్రత పెరుగుతున్న తరుణంలో స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సేవకులు చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆకాంక్షించారు.

ఘనంగా ‘మట్టల ఆదివారం’



నెక్కొండ: వేడుకలో పాల్గొన్న క్రిస్టియన్లు



వర్ధన్నపేట: మట్టలతో స్వాగతం పలుకుతున్న క్రైస్తవులు



చెన్నారావుపేట: మట్టలతో భక్తులు



నల్లబెల్లి: ఈతమట్టలతో ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు



చెన్నారావుపేట: ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు



ఖానాపురం: వేడుకలో పాల్గొన్న భక్తులు

నెక్కొండ : మండల కేంద్రంలోని పరిశుద్ధ లుకా దేవాలయం (చర్చి)లో ఆదివారం క్రైస్తవులు ‘మట్టల ఆదివారం’ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా క్రిస్టియన్లు ఈత, ఖర్జూర చెట్టు మట్టలను పూలతో అలంకరించి పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో చర్చి ఫాస్టరెట్ చైర్మన్ రెవ. డాక్టర్ పి.బాబురావు, సెక్రటరీ కందిక భాస్కర్, ట్రెజరర్ చిన్నపాక రాము, సంఘం సభ్యులు చిన్నపెల్లి రాంచందర్, కందిక మాణిక్యం, కందిక వెంకన్న, బొడ్డుపల్లి సీమోను, కందిక అశోక్, మునుకుంట్ల వెంకటేశ్వర్లు, ఈదునూరి రాధ, కందిక సారమ్మ, మాసాని శారద, కర్ర రమ్య, తదితరులు పాల్గొన్నారు.

హోసన్నా జయము.. జయము

చెన్నారావుపేట : పూలతో అలంకరించిన ఈత, కొబ్బరి, ఖర్జూరపు మట్టలను చేత పట్టుకోని యూదుల రాజు హోసన్నా జయము జయము.. అంటూ నినాదాలు చేస్తు, పాటలు పాడుతూ క్రైస్తవులు ఆదివారం వీధులలో ర్యాలీలు నిర్వహించారు. ఈ మేరకు మండలంలోని తిమ్మరాయినిపహాడ్, జోజిపేట, చెన్నారావుపేట, నంబర్‌వన్ కాలనీ, సూర్యపేట తండా, జల్లీ, క్రీస్తునగర్, గురిజాలతో పాటు పలు గ్రామాలలో మట్టల ఆదివారపు పండుగను ఘనంగా నిర్వహించారు. భక్తులను ఉద్దేశించి రెవ ఇ.సహోదర్ మాట్లాడారు. క్రీస్తు యేరుషలేమునకు గాడిద మీద తనను తానుగా తగ్గించుకోని వస్తుండగా దారి పొడవున ప్రజలు ఖర్జూరపు మట్టలు, వస్త్రాలు పరిచి దేవుడిని స్తుతించారని అన్నారు. అలాగే సమాజంలోని ప్రతి ఒక్కరూ తగ్గించుకోని, ఒకరికొకరు ప్రేమ కలిగి ఉండాలన్నారు. ఈ ఉత్సవాలలో అమ్మగారు ఇ.స్వప్న, వరంగల్ గ్రూప్ సెక్రటరీ ఆకుల అశోక్‌గౌడ్, పాస్ట్రేట్ సెక్రటరి గోపు శ్రీనివాస్‌రెడ్డి, ట్రెజరర్ బండారి భిక్షపతి, మిషన్ అండ్ ఇవాంజలిజమ్ సెక్రటరీ గట్ల రవీందర్, యూత్ సెక్రటరీ గట్ల హనోక్, ట్రెజరర్ శంకేశి రంజిత్, స్త్రీల మైత్రి సెక్రటరీ గాండ్ల మంజుల, ట్రెజరర్ ఆకుల సుభాషిణి, ఎం.సాంబయ్య, పంథ అనిల్, జున్ను రవి, కందిక సునీల్, భాస్కర్, దేవదాసు, పృథ్వీరాజ్, నవీన్, భద్రు, సింగారపు అశోక్, జయరాం , నాగు, శ్రీను, దేవేందర్, సుమలత, కమలమ్మ తదితరులు ఉన్నారు.

నల్లబెల్లిలో..

నల్లబెల్లి : నల్లబెల్లి, రేకంపల్లి,లక్ష్మీపురం, మ్రైపల్లి గ్రామాలలో ‘మట్టల ఆదివారం’ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూలతో అలంకరించిన ఈత, ఖర్జూరపు మట్టలను చేత పట్టుకుని గ్రామ వీధులలో పాటలు, పాడుతూ హోసన్నా జయము జయము.. దావీదు కుమారునికి జయము జయము.. అంటూ నినాదాలు చేశారు. అనంతరం చర్చిలలో జరిగిన ప్రార్థనల్లో పాస్ట్రేట్ చైర్మన్ రెవ ఇపి ప్రసాద్ భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు.దేవుడికి, మానవుడికి మధ్య సమాధానం కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్త్రీల మైత్రి ప్రెసిడెంట్ సంయుక్తరాణి, పాస్ట్రేట్ సెక్రటరి డాక్టర్ ప్రకాష్, ట్రెజరర్ నవీన్, యూత్ సెక్రటరీ అశోక్, స్త్రీల మైత్రి సెక్రటరి పావని, సువర్ణ, పెద్దలు రఘువరణ్, పీటర్, కమిటీ సభ్యులు, సంఘం. స్త్రీల సమాజం, సండే స్కూల్ చిన్నారులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : మండలంలోని నల్లబెల్లి ఎక్లేషియా చర్చిలో మట్టల ఆదివారాన్ని పాస్టర్ సుమన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏసు శిలువతో పాటు భక్తులు, మట్టలతో భక్తి గీతాలు ఆలపిస్తూ చర్చి చుట్టూ తిరిగారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసు జెరుసలెం పట్టణంలో మొదటి సారి ప్రవేశించినపుడు అక్కడి ప్రజలు ఏసు ప్రభువును గాడిదపై తీసుకొస్తూ పెద్ద ఎత్తున వివిధ రకాల మట్టలతో(చెట్ల కొమ్మలతో) ఘన స్వాగతం పలుకుతారు. దీనినే క్రైస్తవులు మట్టల పండుగగా ఆచరిస్తారని పాస్టర్ సుమన్ తెలిపారు. ప్రతిఏటా గుడ్ ఫ్రైడే ముందు వచ్చే ఆదివారం పండుగ నిర్వహించుకోవడం ఆనవాయితీ. చర్చి ఆవరణలోని చెట్ల కింద వంటావార్పు చేసుకున్నారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు బిర్రు ఏలియా, అబ్రహం, కరుణాకర్, విజయ, అన్నపూర్ణ, స్వరూప, కృష్ణవేణి, రజిత, రక్షణ పాల్గొన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : మండలంలోని పలు గ్రామాలలోని చర్చిలలో మట్టల ఆదివారపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు పూలతో అలంకరించిన ఈత మట్టలను చేత పట్టుకొని గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డికెన్ దీపక్, స్వామి, సుగుణమ్మ, కళమ్మ, మమత పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట : నెక్కొండ మండలంలోని తోపనపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గులాబీ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రభుత్వ పథకాలు స్వయం లబ్ధిపొందుతూ ఇతర పార్టీలో ఉండలేక బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుండెవరపు అపర్ణరవీందర్‌రావు, సర్పంచ్ ఫకీర్‌మియా, గ్రామపార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన వెంకన్న, సంతోష్, రవి, సురేష్, రమ, మరియమ్మ, అశోక్, హరీష్, పాషా, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

వరంగల్(పర్వతగిరి) : మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బీఆర్‌ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీకాంత్ ఆదివారం పరీక్ష సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో చిన్నపెల్లి అజయ్, పోలేపాక కళ్యాణ్, గడ్డం వినయ్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి



పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న సురేష్

సంగెం : విద్యార్థులు పరీక్షలు అంటే భయంతో కాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే విజయం తప్పక వరిస్తుందని సైకాలజిస్ట్ బొజ్జ సురేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కేజీబీవీలో పదోతరగతి విద్యార్థులకు పరీక్షలపై అపోహలు, భయం తొలగించడానికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని సూచించారు.

కుంగుతున్న కల్వర్టు



- హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడు?
- వానాకాలం వస్తే రాకపోకలు బంద్
- శిథిలమైన కాపులకనిపర్తి లోలెవల్ కాజ్‌వే
- కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వేడుకోలు

సంగెం : మండలంలోని కాపులకనపర్తి ప్రభుత్వ పాఠశాల వద్ద దశాబ్దాల క్రితం నిర్మించిన ఇరుకైన కల్వర్టు అది.. ఇప్పుడు శిథిలమై కుంగుతుంది..దీనికి తోడు గుంతలుగా మారి ప్రమాదాలకు నిలయమవుతోంది.. ఇక వానాకాలంలో ప్రయాణికులు బాధలు వర్ణనాతీతం.. లోలెవల్ బ్రిడ్జితో ఇంకెన్నాళ్లు తిప్పలు పడాల్సి వస్తుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. వరంగల్- మహబూబాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు శిథిలావస్థలో ఉన్నది. మోరీలు కుంగిపోయి.. గుంతలు పడి వాహనదారులకు ఇబ్బందిగా మారింది. వానకాలంలో చెరువు మత్తడి పడి వరద ఉధృతి ఎక్కువగా ఉంటే వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయి. దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్నప్పటికి పట్టించుకునే వారే లేరని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఈ ఏడాదైనా నూతన బ్రిడ్జి నిర్మాణం జరిగేనా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చాలాఏళ్ల క్రితం డబుల్ రోడ్డు నిర్మాణం జరిగినా లోలెవల్ కాజ్‌వే బ్రిడ్జిని విస్తరించలేదు. దీంతో ఇరుకుగా ఉండి ఒకేసారి రెండు భారీ వాహనాలు ప్రయాణించలేని దుస్థితి ఉంది. దీనికి తోడు గుంతలు ఏర్పడి వాహనాలకు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శిథిలమైన బ్రిడ్జి స్థానంలో నూతన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రయాణికులు, వాహనచోదకులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

నిధులు మంజూరయ్యాయి..

మండలంలోని కాపులకనిపర్తి వద్ద లోలెవల్ బ్రిడ్జితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నది వాస్తవమే. నూతన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఇటీవల ప్రభుత్వం రూ.1.50కోట్లు నిధులు మంజూరు చేసింది. టెండర్లు సైతం అయిపోయాయి. టెండర్ దక్కించుకున్న ఏజెన్సీ మరో వారం, పది రోజుల్లో నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభిస్తారు. ఈ ఏడాది వానకాలంలోగా పనులు పూర్తి అవుతాయి.

- సుమలత, ఏఈ, ఆర్‌అండ్‌బీ

సన్నాహక సమావేశం



మాట్లాడుతున్న నమిండ్ల శ్రీనివాస్

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం హాథ్ సే హాథ్ జోడో యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా ప్రజలకు వివరించాలన్నారు. యాత్రకు సంబంధించి నాయకులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మండల నాయకులు గుంటి కుమారస్వామి, కొండేటి బాలకృష్ణ, సుధాకర్, ఏలియా, భాస్కర్, కిషన్, దశరథం , రమేష్ బాబు, జయరాజు, రాములు, రాజు, దాదాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

‘పది’ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నెక్కొండ : నేటి(సోమవారం) నుంచి నిర్వహించే పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ రత్నమాల ఆదివారం తెలిపారు. నెక్కొండ మండలంలో పదో తరగతి పరీక్షల కోసం నెక్కొండ జెడ్పీ ఉన్నత పాఠశాల, మాంటిస్సోరీ హై స్కూల్, తెలంగాణ మోడల్ స్కూల్‌లను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశామన్నారు. మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు, గురుకులాలకు చెందిన 435మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు ఆమె పేర్కొన్నారు. నెక్కొండ హై స్కూల్‌లో చీఫ్ సూపరింటెండెంట్‌గా రంగారావు, డిపార్ట్‌మెంట్ అధికారిగా ఆనంద్‌మోహన్, ఇన్విజిలేటర్లు 11మంది, అలాగే మాంటిస్సోరీ హై స్కూల్‌లో సీఎస్‌గా మోహన్ రావు, డీఓగా ప్రేమ్‌ప్రసాద్, ఇన్విజిలేటర్లు 8మంది, మోడల్ స్కూల్‌లో సీఎస్‌గా ఉదయశ్రీ, డీఓగా కుమారస్వామి, ఇన్విజిలేటర్లుగా 12మంది విధులు నిర్వహిస్తారని ఆమె చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు ఉంటాయన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి గంట ముందు కేంద్రానికి రావాలని ఆమె సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : మండలంలోని బుధరావుపేట మోడల్ స్కూల్, ఖానాపురం హైస్కూళ్లలో పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు. మోడల్ స్కూల్‌లో 144మంది విద్యార్థులకు ఎనిమిది మంది ఇన్విజిలేటర్లను నియమించారు. అలాగే ఖానాపురం హైస్కూల్‌లో 117మంది విద్యార్థులకు ఏడుగురు ఇన్విజిలేటర్లను నియమించారు.

స్నేహితురాలికి ఆర్థిక చేయూత



దుగ్గొండి: సాయం అందజేస్తున్న మిత్రులు



రాయపర్తి: సాయం అందజేస్తున్న నాయకులు

దుగ్గొండి : మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన అంకేశ్వరపు రజిత భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, రజిత స్నేహితులు దుగ్గొండి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005-06 సంవత్సరంలో టెన్త్ పూర్తి చేసిన వారంతా కలిసి రజితకు రూ.25వేల ఆర్థికసాయాన్ని ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో చల్ల కిషన్, కందికొండ సుధాకర్, కుమార్, లాసాని సురేష్, రావుల సుమన్, మురళి, రామాచారి, గోవర్దన్, రాజుకుమార్, రాజ, యువరాజు, కొల్లూరి నాగరాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

రాయపర్తి : మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన తాటికాయల మారమ్మ ఇటీవల మృతిచెందింది. కాగా అంబేడ్కర్ సంఘం నాయకులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.3వేలు సాయంగా అందించారు. నాయకులు గారె కిరణ్, రాజు, బందు రాజు, రమేష్, తాటికాయల రాంచందర్, అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. గన్నారం గ్రామానికి చెందిన మండల రాములు ఇటీవల మృతిచెందగా సోల్జర్స్ యూత్ నాయకులు పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి 25కేజీల బియ్యంను అందించారు. నందనబోయిన సాంబశివ,ప్రభుదేవా, వంశీ, ప్రవీణ్, సోమరాజు, శ్రీకాంత్, సాంబరాజు, సాగర్, సాయి, మహేష్, నిఖిల్, రాజేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నర్సంపేట: నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నెక్కొండ: నివాళులర్పిస్తున్న దొంతి మాధవరెడ్డి

నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని 11వ వార్డుకు చెందిన వేల్పుల ఇస్తారమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా ఆదివారం దశదినకర్మకు బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ హాజరై మృతురాలి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుమారులు వేల్పుల సాంబయ్యయాదవ్, కన్నయ్యయాదవ్, సారంగంయాదవ్, వార్డు ప్రధాన కార్యదర్శి శ్రీనుయాదవ్, పట్టణ యూత్ కమిటీ సభ్యుడు సాయి యాదవ్‌ను పరామర్శించి సంతాపం తెలిపారు.

బీఆర్‌ఎస్ నాయకుల పరామర్శ

దుగ్గొండి : మండలంలోని పీజీతండా సర్పంచ్ సునావత్ మంగమ్మ భర్త కోబాల్‌సింగ్(62) కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. మృతదేహాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమలభద్రయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, కంచరకుంట్ల శ్రీనివాసరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మంగమ్మను ఓదార్చారు.

‘దొంతి’ పరామర్శ

నెక్కొండ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొంకాల చంద్రమౌళి(60) మృతి పార్టీకి తీరనిలోటని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని సూరిపెల్లి గ్రామానికి చెందిన చంద్రమౌళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం దశ దినకర్మలకు దొంతి హాజరై, చంద్రమౌళి చిత్రపటం వద్ద నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, ఓబీసీ జిల్లా కార్యదర్శి రాచకొండ రఘు, బండి శివకుమార్, మహిపాల్‌రెడ్డి, కవిరాజ్, నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, మాదాటి శ్రీనివాస్, కోటగిరి సాంబయ్య, కాట భాస్కర్, బాల్నే ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి పాపన్న



పాపన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న బాధ్యులు

వర్ధన్నపేట : బడుగు, బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం కృషి చేసిన మహానుభావుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని సామాజిక కార్యకర్త మోడం కుమారస్వామి అన్నారు. ఆదివారం పట్టణ శివారులోని కంఠమహేశ్వరస్వామి ఆలయ సమీపంలో పాపన్న వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన ఘనత పాపన్నకే దక్కుతుందన్నారు. పాపన్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్, సమ్మెట లక్ష్మీనారాయణ, పోశాల రామస్వామి, సట్ల సమ్మయ్య, సుభాష్, లక్ష్మీనారాయణ, నర్సయ్య, గడ్డం సమ్మయ్య, అన్నమయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

ఐనవోలు : మండలంలో బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని శ్రేణులను ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి కోరారు. మండలంలోని పున్నేలు, ఒంటిమామిడిపల్లి గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పార్టీ మండల కమిటీ దృష్టికి తీసుకు రావాలని చెప్పారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వెంటనే పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్నేని మధుమతి, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, మండల నాయకులు బుర్ర రాజశేఖర్, మిద్దెపాక రవీందర్, మజ్జిగ జైపాల్, టి.చందర్‌రావు, ఎం.సమ్మయ్య, ఎం.బాబు, భాస్కర్, సురేశ్, కొంరయ్య, అబ్బాస్ అలీ, రాఘవులు, దేవికరెడ్డి, నరేశ్, అరుణ్ కుమార్, సర్పంచ్ దేవేందర్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సోమేశ్వర్‌రావు, ఎంపీటీసీలు చాట్ల అరుణ, కడుదూరి రాజు, నాయకులు సూరయ్య, సంపత్, కోమలత, రాజారపు రాజు, జన్ను రాజు, మల్లారెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

‘బలగం’ సినిమా ప్రదర్శన



బలగం సినిమాను వీక్షిస్తున్న గ్రామస్తులు

దుగ్గొండి : గ్రామీణ నేపథ్యం, కుటుంబ సంబంధాలు, నేడు ప్రతి ఇంట్లో ఎదుర్కొంటున్న సంఘటనలను బలగం సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారు. దీంతో మండలంలోని నాచినపల్లి గ్రామంలో సర్పంచ్ పెండ్యాల మమత-రాజు దంపతులు మానవ బంధాలకు అద్దం పట్టేలా ఉంది. సంప్రదాయాలు నేటితరం వారికి తెలిసేలా చేయాలనే తలంపుతో బలగం సినిమాను గ్రామంలో తమ సొంత ఖర్చుతో ఆదివారం రాత్రి ప్రదర్శింపజేశారు. చిత్రాన్ని వీక్షించడానికి గ్రామంలోని ప్రతి ఒక్కరూ కదిలివచ్చారు. తమది పెద్ద గ్రామం కావడం వల్ల నాలుగు రోజుల పాటు ప్రధాన కూడళ్లలో ప్రదర్శన ఉంటుందని వారు తెలిపారు.